తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

గురువారం 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

# సంక్షేమ హాస్టళ్లపై దృష్టి పెట్టాలి

- ○వేసవి సెలవుల్లో మైనర్ రిపేర్లు పూర్తి చేయాలి
- ○హాస్టళ్ల పని తీరుపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి
- ○కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని ఇందుకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లు, ప్రత్యేక అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లో సంక్షేమ హాస్టళ్లపై సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.హాస్టల్ వసతి గృహాల సముదాయంలో ఏమైనా రిపేర్లు ఉంటే వేసవి సెలవులలో పూర్తి చేయాలని ఆదేశించారు.హాస్టళ్ల పని తీరుపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని, శానిటైషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, శానిటైషన్ సిబ్బందితో క్లీనింగ్ చేయించాలని సూచించారు. విద్యార్థులకు సౌకర్యాల వసతుల కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థుల ఆరోగ్య భద్రతకు పెద్ద పీట వేయాలన్నారు.కిచెన్ స్టోర్ రూమ్ లో మంచి వాతావరణం నెలకొనెలా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.సంక్షేమ వసతి గృహాలలో ఏ సమస్యలు లేకుండా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద రాణి, నరసింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్ష

**కల్లూరు ఏప్రియల్ 22(జనంసాక్షి)**
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కల్లూరు లోని సబ్ కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పనుల స్థితిగతులను సవివరంగా పరిశీలించి, పనుల్లో ఉన్న లోపాలను గుర్తించారు. పనుల పురోగతిని వేగవంతం చేయడంతో పాటు నిర్ణీత గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ, పనులనాణ్యతను మెరుగుపరచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, నిర్దేశిత లక్ష్యాలను సమయానికి సాధించాలని స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు.



### మహిళల, పిల్లల పట్ల వేదింపులకు

## పాల్పడితే చర్యలు తప్పవు

- ○ రోడ్లపై వాహనాలు నిదానంగా, జాగ్రత్తగా నడపాలి
- ○ కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

12 పేజీలో






## ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 22,జనంసాక్షి:**
జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీశరత్ చంద్ర పవార్ మీడియా సభ్యులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయాలు, ప్రాణనష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.మీడియా సమాజంలో ప్రభావవంతమైన వేదికగా ఉన్నందున ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ముందుండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగంపై సరైన సమాచారం ప్రజలకు చేరవేసి, ప్రతి ఒక్కరిలో హెల్మెట్ ధరించే అలవాటు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని తెలిపారు.అనంతరం శాంతలక్ష్మి ఫౌండేషన్ కంబాలపల్లి ఉపేందర్, మన్నెం యాదగిరి సహకారంతో రోడ్డు భద్రతను ప్రోత్సహించే భాగంగా మీడియా సభ్యులకు ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో మరింత చైతన్యం పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ రాము, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనాలకు స్పందన పాములపాడు డ్రైనేజీ కబ్జాపై మెమో జారీ

### అక్రమ గోడను వెంటనే తొలగించాలని డి.ఎల్.పి.ఓ ఆదేశం

### రెండు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి అల్టిమేటం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో ప్రభుత్వ ఆస్తులు, మురుగునీటి కాలువల కబ్జాపై జనం సాక్షి పత్రికలో వరుసగా ప్రచురితమైన కథనా లకు జిల్లా యంత్రాంగం స్పందించింది అధికారుల నిర్లక్ష్యంపై పత్రికా ఆధారాలతో బాధితుడు నంద్యాల అంబేద్కర్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో చేసిన పోరాటం ఫలించింది గ్రామంలోని డ్రైనేజీని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి జె. శంకర్ మెమో (నెం: 676/2026 /ః4(2)) జారీ చేశారు పాములపాడులో డ్రైనేజీ కబ్జా వల్ల మురుగునీరు రోడ్లపై నిలిచి ప్రజలు పడుతున్న ఇబ్బందులను జనం సాక్షి గతంలోనే వెలుగులోకి తెచ్చింది దీనిపై విచారణ జరిపిన మండల పంచాయతీ అధికారి (ఓఖూ), గ్రామానికి చెందిన తీగల ప్రభాకర్ అనే వ్యక్తి రాతి మురికి కాలువపై అక్రమంగా గోడ నిర్మించినట్లు నిర్ధారించారు విచారణ నివేదిక ఆధారంగా జిల్లా అధికారి తదుపరి చర్యలకు ఆదేశాలిచ్చారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం నిబంధనల ప్రకారం సదరు ఆక్రమణలను వెంటనే తొలగించి, ఆ ప్రాంతాన్ని పునరుద్ధరిం చాలని పాముల పాడు పంచాయతీ కార్యదర్శిని డి.ఎల్.పి.ఓ ఆదేశించారు ఆక్రమణ తొలగింపునకు సంబంధించిన ఫోటోలు సవివరమైన నివేదికను రెండు వారాల మిగతా 7లో

# యువతను మత్తులోకి నెడుతున్న రాజకీయ నేతలు

## పి.వై.ఎల్ జిల్లా మహాసభలో కోలా లక్ష్మీ నారాయణ విమర్శ




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** దేశం, రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం విక్రయాలు పెరుగుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ విమర్శించారు. యువతను మత్తులో ముంచి తమ వైఫల్యాలను కప్పిపుచ్చు కుంటు న్నారని ఆరోపించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పి.వై.ఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా 9వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడు తూ యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన పాలకులు వారిని వ్యసనాల బారిన పడేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. జనార్దన్, పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, కోశాధికారి డి. రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, కోశాధికారి పగడాల శివ, పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు జి. నాగరాజు, గోరుగంటి ముత్యాలు, బాలకృష్ణ, పోతగాళ్ల నర్సింహ, సర్వన్, వెంకటేష్, మల్లేష్, సుధాకర్, ఆకుల కృష్ణ, శికిలం వెంకటేష్, మామిడాల భాను, గోరుగంటి నవీన్, శ్రీనాథ్, శివ, పాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**రాజాపేట ఏప్రిల్ 22( జనంసాక్షి):** తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లిఖర్జున కార్గే దిష్టిబొమ్మను బుధవారం రాజపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దహనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాలు కీర్తించే మోదీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లికార్జున కార్గేకి మతిభ్రమించిందని వెంటనే అతనిపై కేసు నమోదు చేసి పిచ్చాసుపత్రికి తరలించాలని గతంలో కూడా స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు గుర్తు చేశారు. ఖర్గే పార్టీ నుండి బహిష్కరించాలని లేని పక్షాన భరతజాతి కాంగ్రెస్ పార్టీని క్షమించదన్నారు. ఈ కార్యక్రమంలో కాసోజు సంపత్, దాచేపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, అంకతి భాస్కర్,బూర్గు శేఖర్ రెడ్డి, సాధనబోయిన శెంకర్, చిగుల్ల బీరయ్య, బిర్రు సురేష్, ఎక్కలదేవి శ్రీహరి, మెడబోయిన శివరాములు, కాకల్ల నవీన్, సంగెమ్ వేణు, మెండు మనికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందండి

## ఏడీఏ తాతారావు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రైతులు ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని మణుగూరు ఏడీఏ తాతారావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మణుగూరు ఏడీఏ తాతారావు తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్, సర్పంచ్, ఉప సర్పంచులు మందా నాగరాజు, గుండె వెంకన్నలతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతుల పంటను కొనుగోలు చేసే విషయంలో పారదర్శకత పాటించాలని, రైతులు పండించిన చివరి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రైతులు పంటను దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శంకర్, పీఏసీఎస్ సీఈవో ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, భజన నర్సింహారావు, పేరం వెంకటరెడ్డి, మేకల వెంకన్న, గోనెల వెంకటేశ్వర్లు, గోనెల సతీష్, గాదె వెంకటేశ్వరరెడ్డి, పాశం రాజు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో హృదయ విదారక ఘటన

## అంతిమయాత్రకు అన్నం సేవాసంస్థ అండ



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల తిప్పర్తి రాజ్యం (ఉర్దూ రాలు) జీవితం దారిద్ర్యం, అనారోగ్యంతో నిండిపోయి చివరకు విషాదాంతానికి దారి తీసింది. గత రెండేళ్లుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన ఆమె, ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఇప్పటికే మూడు సంవత్సరాల క్రితం ఆమె భర్త కూడా దీర్ఘకాలిక అనారోగ్యంతో మరణించగా, కుటుంబానికి అండగా నిలిచే కొడుకులు లేరు. ఒక్కగానొక్క కూతురు మాత్రమే తండ్రికి మూడు సంవత్సరాలు, తల్లికి రెండేళ్లుగా సేవలు అందిస్తూ జీవన పోరాటం కొనసాగించింది. తల్లి అంత్యక్రియలు నిర్వహించడం ఆమెకు సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న అన్నం ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని మార్చురీ నుంచి స్వాధీనం చేసుకుని, తెల్లని వస్త్రంలో చుట్టి పూలదండలతో గౌరవ నివాళులు అర్పించారు. అనంతరం బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి సక్రమంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాస్‌తో పాటు సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సేవాసంస్థ చొరవతో ఒక నిరుపేద కుటుంబానికి చివరి సంస్కారం గౌరవప్రదంగా పూర్తవడం మనుష్యత్వానికి నిదర్శనంగా నిలిచింది.

# వైభవోపేతంగా కాశి విశ్వేశ్వర స్వామి కళ్యాణం

**బీబీనగర్ (జనంసాక్షి):** బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో గల శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి కళ్యాణమహోత్స వాన్ని ఆలయ అర్చకులు నేరళ్లపల్లి ఆంజనేయ శర్మ,నేరెళ్లపల్లి కృష్ణమూర్తి శర్మ ల వేదమంత్రోచ్చ రణలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కీర్తి హేమలత గణేష్ ముదిరాజ్,ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమౌళి గౌడ్,మాజీ సర్పంచులు మొరిగాడి బాలమల్లేష్ గౌడ్,తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచులు నక్కిర్తి రమేష్,సోం శ్రీనివాస్,ఆలయకమిటీ చైర్మన్ కోమటిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి,కోమటిరెడ్డి భూపాల్ రెడ్డి,ఆలయ పర్యవేక్షకులు మందుగుల చంద్రశేఖర్ గుప్తా, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మైలారం మహేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తమగొంది బాలపోచయ్య పంచాయతీ కార్యదర్శి రమణ రెడ్డి నాయకులు కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి,కదారి జగదీష్,ఏరుకల గణేష్ గౌడ్,దూదల మధు గౌడ్,బెజ్జంకి అమరేందర్ రెడ్డి,రామిడి సుమంత్ రెడ్డి, తంతరపల్లి అమరలింగం గౌడ్,తంతరపల్లి బాలకృష్ణ గౌడ్,నక్కీర్తి హరీష్ ముదిరాజ్,బత్తుల బాలకృష్ణ గౌడ్,వార్డు సభ్యులు తమగొంది గణేష్,దొడ్డి రజిత రమేష్,ఉగ్గి నర్సింహ, నక్కీర్తి రాధిక రమేష్ ముదిరాజ్,మోతె కుమార్,సల్ల అనురాధ తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

## అంగడిపేట సర్పంచ్ చిరంజీవి



**పి.ఏ.పల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** వేసవి కాలంలో రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ను అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో రైతులు ఇబ్బంది పడ కుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు.ధాన్యం కొనుగోలు చేసే విధంగా అధికారులు త్వరగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.పల్లి తహసిల్దార్ జయశ్రీ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్‌కు క్షమాపణలు చెప్పాలి

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్



**మునగాల, ఏప్రిల్ 22(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వరదప్రదాయినిగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుని నిర్మాణం చేసిన నాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావులపై ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో రకాల కుట్రలు కుతంత్రాలు చేస్తూ, అవినీతి ఆరోపణలతో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ న నియమించి, కమిషన్ రిపోర్టు సహాయంతో సిబిఐ విచారణకు ఆదేశించి, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావులను జైలుకు పంపాలనే ఏకైక ఉద్దేశంతో తన అధికారాన్ని ఉపయోగించి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర కోణాన్ని నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు న్యాయపరంగా విచారించి పీసీ ఘోష్ కమిషన్ విచారణ నివేదిక ప్రాథమిక సూత్రాలను అనుసరించలేదని, ఈ కమిషన్ నివేదికతో నాటి ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవడం న్యాయ సూత్రాలకు విరుద్ధమని, కావున తక్షణమే పిసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారాలతో ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదనే ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. పిసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని, తద్వారా కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్వరరావు, ప్రభుత్వ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని హైకోర్టు తీర్పునివ్వడంతో కెసిఆర్, హరీష్ రావుపై గత రెండున్నరెండ్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో చేస్తున్న కుట్ర కోణాన్ని న్యాయ స్థానం పటాపంచలు చేసిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి హుందాగా పరిపాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వరద ప్రధాయినిగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అసత్య ఆరోపణలను వెనక్కు తీసుకొని తక్షణమే ప్రాజెక్టునందు ధ్వంసం అయిన రెండు పిల్లర్లకు మరమతులు నిర్వహించి రాష్ట్ర ప్రజలకు సాగునీళ్లు, తాగునీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు. తమపార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, హరీష్ రావుపై కావాలని ప్రస్తుత ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్ని రకాలుగా దాడి చేసిన చివరికి న్యాయమే గెలిచిందన్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షల ఎకరాలకు సాగునీళ్లు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించిన కేసీఆర్ హరీష్ రావు అంకుటితో దీక్షతోనే దేశంలోనే వరి ధాన్యం పండించిన ప్రథమ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిన విషయాన్ని విస్మరించిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంతో పాటు న్యాయస్థానంలో కూడా ఎదురు దెబ్బ తప్ప లేదన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ హరీష్ రావు లు పడిన కష్టానికి, ఓటుకు నోటు కేసు దొంగ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆరోపణలపై నేడు న్యాయస్థానంలో కడిగిన ముత్యంలో కేసీఆర్, హరీష్ రావులు ప్రజాక్షేత్రం లో నిలవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు హరీష్ రావులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.



# కిడ్స్ కింగ్ డమ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

**బీబీనగర్ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హై స్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ను పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం ఎంఈఓ లు సురేష్ రెడ్డి, నాగవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీకి వెళ్లే దశలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమని అన్నారు. 3 దశాబ్దాలుగా కిడ్స్ కింగ్ డమ్ స్కూల్ ద్వారా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి లక్ష్య సాధన గొప్పదని అన్నారు. ప్రకృతి వైద్య సలహాదారుడు అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఇష్టాలను తెలుసుకొని వారిని ప్రోత్సహించినట్లయితే జీవితంలో విజయం సాధిస్తారని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి రచించిన ,ముందడుగు, నవలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ నాగలక్ష్మి, ప్రిన్సిపల్ బి ఎస్ కే రాజు, హెచ్ఎం భవాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం టీఎస్ యుటీఎఫ్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెడిద సోమయ్య, మన్నె యాదగిరి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంకు మంచి స్పందన లభించినట్లు తెలిపారు. పెన్షనర్లతో పాటు రెగ్యులర్ ఉద్యోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా అందజేసినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హెల్త్ కార్డు ద్వారా ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ దీప్ సింగ్ కంటి సమస్యలను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, చూపు మందగించకుండా చూసుకోవడానికి క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి నందు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కోశాధికారి రాపోలు సత్యనారాయణ, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. కరుణాకర్ రెడ్డి, జమాలుద్దీన్, బి. సాంబశివరావు, అల్లావుద్దీన్, ఏ. అంజయ్య, కృష్ణయ్య, పి. అంజయ్య, అప్తమలజిస్ట్ లు వేణుగోపాల్, నవీన్, ఇమ్రోజ్, క్యాంప్ ఆర్గనైజర్స్ ఖలీల్, రాము, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# చివరి గింజ వరకు రైతు ధాన్యం కొనుగోలు చేస్తాం

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

### బొమ్మాయిపల్లి, పెంచికల్పహాడ్, బాలంపల్లిలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**భువనగిరి, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసి, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు అన్నారు. భువనగిరి మార్కెట్ కమిటీ పరిధిలోని బొమ్మాయిపల్లి, పెంచికల్పహాడ్, బాలంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతుల ఆదాయం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాల్లో త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మధ్యవర్తులు, దళారుల వ్యవస్థకు ముగింపు పలుకుతూ రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బస్వాపురం కెనాల్ ద్వారా సాగునీరు అందించి ఎండిపోయే పరిస్థితిలో ఉన్న పొలాలను పంట చేతికి వచ్చేలా చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఆవేస్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

### మాజీ ఎంపీపీ, కవిత రాములు గౌడ్

**తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా ట్రాష్.. చెత్త బుట్టలో వేయాల్సిందే! అన్నారు కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను హైకోర్టు తిప్పి కొట్టిందని అన్నారు.అదేవిధంగా కేసీఆర్ పేరు తుడిచేయాలని దురుద్దేశంతో కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ప్రచారం చేసి మేడిగడ్డ పిల్లర్లు రిపేర్ చేయకుండా ప్రజలను మభ్య పెట్టారని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం కాళేశ్వరం పై అబద్ధపు మాటలు మాని పిల్లర్లు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని ఉన్నారు.



## ఘనంగా శ్రీరామానుజాచార్యుల 1009వ జయంతి

**మునగాల, ఏప్రిల్ 22(జనంసాక్షి):**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న శ్రీకోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ రామానుజాచార్యుల 1009వ జయంతి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, తమ ఇంటి వేమూరి వారి వంశ కుల దైవం అయిన శ్రీరామానుజాచార్యుల స్వామి వారి విగ్రహానికి నిత్యం పూజలు నిర్వహించడం, అలాగే వారి 1009వ జయంతి సందర్భంగా వారికి. పూజలు అభిషేకాలు నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అంతేగాకుండా ప్రతి ఒక్కరు రామానుజాచార్యుల సిద్ధాంతాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముడుంబై లవకుశచార్యులు, వీరబోయిన వినోద్, బారి లక్ష్మయ్య, వీరబోయిన వెంకన్న, కోండ్రు గోపినాథ్,గంగారి సంతోష్ కుమార్, కనపర్తి శ్రీనివాసరావు, తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**రాజాపేట ఏప్రిల్ 22( జనంసాక్షి):**

రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం - 2 లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పార్వతి ముందుగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రం లో ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు ఏ విధంగా ఆటపాటల ద్వారా విద్యను అందించటం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి పౌష్టికాహారాన్ని అందజేయడం, ప్రతి నెల బరువు ఎత్తును సరి చూసుకుంటూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని ఇస్తూ తల్లులకు తగిన సలహాలు సూచనలు అందజేస్తూ, గర్భిణీ బాలింతలకు తగిన పౌష్టికాహారాన్ని ఇస్తూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండో శనివారం రోజున ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్లే స్కూల్ విద్యను పూర్తి చేసుకుని వచ్చే సంవత్సరానికి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లలు ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరిస్తూ అందజేశారు ఈ సేవలన్నీ ఆన్లైన్ లో ఏవిధంగా పొందుపరుస్తున్న విషయాలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పంపించిన తర్వాత తమ పిల్లలు అన్ని ఆటలలో పాటల్లో చురుగ్గా ఉంటున్నారని అంగన్వాడీ కేంద్రానికి పంపించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు ఎర్రగోకుల సంతోష, దుబ్బాసి వెన్నెల, పాలిమేర ప్రభావతి, కొత్త భానుప్రియ, పెద్దోళ్ల సరిత, మేకల పవిత్ర, మామిడి మల్లీశ్వరి ఆయమ్మ కోయ విజయ చిన్నారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుకు ఏకమైన సంఘాలు

**దేవరకొండ, ఏప్రిల్ 22(జనంసాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా బుధవారం పట్టణంలో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, సిపిఐ, ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని, 2021 నుండి 2025 వేతన సవరణ, అవుట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ,ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి నడిపిస్తామని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే చెల్లిస్తామని ,పెంచిన పనిభారాలను తగ్గించాలని, తక్షణమే ఈ డిమాండ్లను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యలు సాధించేవరకు ఉద్యమాలు చేస్తామని, ఉద్యమాల ద్వారానే సాధించుకుంటామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పెన్షన్లను మంజూరు చేయాలని నిరసన

**బీబీనగర్ (జనంసాక్షి):**

సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా మండలంలోని ముగ్దంపల్లి గ్రామంలో వితంతు, వికలాంగుల, వృద్ధుల పెన్షన్లు మంజూరు చేయాలని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు, ఇవ్వవలసిన పెన్షన్లను ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శైలజ గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మట్ట అశోక్, సిల్వేరు బాలయ్య, రావుల కిషన్ ,జూపల్లి నరసింహ, వడ్లకొండ రాములు, అబ్దుల్లాపురం స్వామి, జ్యోతి, అంజమ్మ , దప్పు స్వప్న ,లక్ష్మమ్మ, పోచమ్మ,కలమ్మ కేసాని,సూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత





**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు బుధవారం సర్పంచ్ బానోత్ గోపి నాయక్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో పని ప్రదేశాలలో కూలీలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని దాన్ని దృష్టిలో ఉంచుకొని డి హైడ్రేషన్ నివారణ కోసం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి విద్య, మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ళ పరామర్శ

**బీబీనగర్ (జనంసాక్షి):**



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో సర్పంచ్ నాగలక్ష్మి లక్ష్మీనారాయణ మామ చింతల చంద్రయ్య బుధవారం మృతి చెందాడు. దీంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మృతుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ , మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి..ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, పిట్టల అశోక్,, సోము రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



**సూర్యాపేట(జనంసాక్షి):**

టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సూర్యాపేట డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పార్టీ తరపున పోరాడుతామన్నారు.ప్రభుత్వం తక్షణమే చర్చలకు ముందుకు వచ్చి ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ఆత్మకూర్ ?(ఎస్) మండల పార్టీ అధ్యక్షులు బొల్లె సైదులు, వల్లాల సైదులు యాదవ్, లింగాల సైదులు, నేలచర్ల మధు ప్రజాపతి, సట్టు నాగయ్య, ఎస్ కె బారి, పిడమర్తి ఉపేందర్, వట్టె లింగరాజు యాదవ్, మామిడి ఉదయ్,కడియం వంశీ, లచ్చయ్య, సుధాకర్, సాగర్ రవి, పీఎం రావు, డీఆర్ కుమార్, రాజేశ్వరి, మాదవి సావిత్రి, స్వరూప, శ్రీరామ్, సందీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములు సస్యశ్యామలం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు సర్పంచ్ బుజ్జి మోతిలాల్

**పాలక వీడు (జనంసాక్షి ):**
బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో గిరిజనుల భూములను సస్యశ్యామలం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గిరిజన రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని బెట్టే తండా సర్పంచ్ మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. పాలకవీడు మండలం బెట్టేతండా సమీపంలో మూసీ నదిపై రూ 33.84 కోట్లతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న పైపులైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. పథకానికి నిధులు మంజూరి చేయడమే కాకుండా పలుమార్లు సందర్శించి పనులు వేగ వంతంగా జరగాలని గుత్తేదారులను, అధికారులను ఆదేశించడం మంచి శుభ పరిణామన్నారు. ఇందులో భాగంగా




ఎత్తిపోతల పథకం నుండి రైతుల పొలా లకు సాగునీరు వెళ్లే పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ బి కిషన్, వార్డు సభ్యులు బి.మధు నాయక్, ఎం శ్రీను, పి శ్రీను, నాయకులు ఎం సుధీర్, నాగేశ్వరరావు, సందీప్ లు పాల్గొన్నారు.





# దెందుకూరులో చలివేంద్రం ఏర్పాటు

**మధిర, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
దెందుకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు , ఉపసర్పంచ్ రాయల ఝాన్సీ వరలక్ష్మి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి భాస్కర్ గ్రామ పెద్దలు యడ్లపల్లి సంగయ్య, రాచకొండ వెంకటేశ్వరరావు, కర్లపూడి అప్పారావు, యడ్లపల్లి వీరయ్య, భాజా నరసింహారావు, వై సంగయ్య హనుమంతరావు, కృష్ణ, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చే ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు అందుబాటులో ఉండటం వల్ల ఎంతో ఉపయోగంగా ఉందని తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టడం జరిగిందని తెలిపారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

**మునగాల, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో స్థలాన్ని బుధవారం గ్రామస్తులంతా కలిసి పరిశీలన చేశారు. గ్రామంలో ఉన్న యువత ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రచించి హక్కుల్ని కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని గ్రామస్తులు తెలిపారు. అంబేద్కర్ ఒక కులాన్ని ఒక మతాన్ని ఉద్దేశించి రాజ్యాంగ రాయలేదని, ప్రజలందరి హక్కుల కోసం రాజ్యాంగాన్ని రచించారని, అలాంటి మహనీయులను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లు ప్రసాద్ రావు, కొల్లు నాగేశ్వరరావు, ఎల్. సుధాకర్, పల్లపు శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు పడిశాల నాగరాజు, పుల్లూరి సింహాద్రి, పుల్లూరి శివాజీ, వార్డు మెంబర్ ఉపేందర్, సూరేపల్లి శ్రీకాంత్, పి.ఉపేందర్, వీరయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

## గరిష్టంగా 307 రూపాయలు వచ్చే విధంగా ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించాలి

## సహాయ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి యామిని



**పాలక వీడు (జనంసాక్షి) :**
వేసవికాలంలో ఎండల తీవ్రత అధికమవుతున్న సందర్భంగా తప్పనిసరిగా రెండు సార్లు ఫోటో హాజరు తప్పనిసరి అయినందున ఉదయం ఏడు గంటల లోపు పని ప్రదేశంలోకి వచ్చి 11 గంటల వరకు పని పూర్తి చేసుకోవలసిందిగా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ పనులు సహాయ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి యామిని సూచించారు. మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామపంచాయతీ నందు జరుగుతున్న ఉపాధి హామీ పనులు సహాయ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి యామిని ఆకస్మికంగా సందర్శించారు. పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి, పని వివరాలు తెలుసుకొని,గరిష్ట వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని, సిబ్బందిని ఆదేశించారు.అలాగే కూలిలకు, పని ప్రదేశంలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయమని పంచాయతీ కార్యదర్శి వినయ్ నీ ఆదేశించినారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి తగు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో అన్ని గ్రామాల్లో పనులు అధిక మొత్తంగా పనులు కల్పించాలని, తక్షణమే ప్రణాళికలపై చర్యలు చేపట్టమని కూలీల సంఖ్య పెంచాలని, సూచిస్తూ, ఆదేశాలు జారి చేశారు. సహాయ గ్రామీణాభి వృద్ధి , వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి లక్ష్మి, అదనపు కార్యక్రమ అధికారి రాజు గాదెపాక, పంచాయతీ కార్యదర్శులు వినయ్, రాజ్ కుమార్ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు శ్రీను,అన్వేష్ , అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి క్షేత్ర సహాయకులు, వెంకన్న పాల్గొన్నారు.

# సాహిత్యం ప్రజలను చైతన్యపరుస్తుంది

**సూర్యాపేట(జనంసాక్షి):**



సాహిత్యం ప్రజలను చైతన్య పరుస్తుందని ప్రముఖ కవి, రచయిత హెచ్ఆర్ కె అన్నారు. జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో మంగళ వారం రాత్రి 58వ వార్షిక కవి సమ్మేళనం సందర్భంగా కవి, రచయిత, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన పాత్రికేయులు, విమర్శకులు గుడిపాటి వెంకటేశ్వర్లుకు మనం వికాస వేదిక ఆధ్వర్యంలో సాహితీ కవిరాజు నగదు పురస్కారం, షీల్డ్ అందజేశారు.అనంతరం రచయిత తుల శ్రీనివాస్ రచించిన పచ్చబొట్టు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.గుడిపాటి తెలంగాణ ఉద్యమం సమయంలో కవితలు, రచనల ద్వారా చైతన్యపర్చారని అన్నారు.సమాజంలో సాహిత్యం,పాటలు, కళలను, సంస్కృతి ని,కవులు, కళాకారులను గౌరవించు కోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, కె.రామదాస్,కవి, విమర్శలు సాగర్ల సత్తయ్య,తుల శ్రీనివాస్, సరికొండ నరసింహ రాజు, కక్కిరేణి చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, గండూరి శంకర్,తోట శ్యామ్, పగడాల నాగేందర్, శశిధర్, డిఎస్వీ శర్మ,గౌడితాల వెంకటేశ్వర్లు, బందారు శంకర్, కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు పాదపూజ చేసిన విద్యార్థులు

## - అభినందించిన గ్రామ పెద్దలు

**మునగాల, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని కొక్కిరేణి ఎస్సీ బాయ్స్ హాస్టల్ తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పేరెంట్స్ పాదాలను కడిగి పుష్పాలను విద్యార్థులు సమర్పించినారు. అనంతరం మ్యాట్రిన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, విద్యా కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, గ్రామ పెద్ద అశోక్, మ్యాట్రిన్ చెరుకుపల్లి గీతా, దాదాపు 30 మంది పేరెంట్స్ పాల్గొన్నారు.



# ఇకనైనా ఆరోపణలు మానుకోవాలి : కాంగ్రెస్

**రాజాపేట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**



చల్లూరు మైనింగ్, క్రషర్ విషయం లో నిరాధార ఆరోపణలు ఇప్పటికైనా మానుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ హితవు పలికారు. మైనింగ్, క్రషర్ కు సంబంధించిన వారు మీడియాకు పూర్తి ఆధారాలతో కూడిన వివరాలు తెలుపుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడం టిఆర్ఎస్ పార్టీ వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజల మనిషిగా, సేవకుడిగా,అభివృద్ధి ప్రదాతగా ప్రజలందరి మన్ననలు పొందుతున్న బీర్ల ఐలయ్యను అనవసరంగా విమర్శించడం తప్పుడు ప్రచారాలతో రాజకీయాలది పొందాలనుకోవడం టిఆర్ఎస్ పార్టీ నాయకులకు క్రషర్ మైనింగ్ యజమానుల ప్రెస్ మీట్ చెంపపెట్టులా అయిందన్నారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలె మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు సీనియర్లు కార్యకర్తలు బీర్ల అభిమానులు పాల్గొన్నారు.

# సమ్మెతో డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు





**మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. నిన్న రాత్రి ప్రభుత్వంతో కార్మికుల చర్చలు విఫలం కావడంతో మంగళవారం రాత్రి నుంచే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. బుధవారం మణుగూరు డిపో ఎదుట సమ్మె చేపట్టడంతో బస్సులు డిపో కి పరిమితమయ్యాయి. ఆర్టీసీ కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. వీరికి సిపిఐ నాయకులు,కార్మిక ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిపోల వద్ద పోలీసులు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మె కారణంగా జిల్లా వ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేరే దారి లేక ప్రవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకున్న ప్రైవేట్ వాహనదారులు కొత్తగూడెం కు రూ. 120 నుంచి 150 వసూలు చేస్తున్నారు. వాహనదారులు అధిక చార్జీలు వసూలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు ట్రేడ్ యూనియన్ పై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలని కోరారు. నిలిచిపోయిన రెండు వేతన సవరణ లను అమలు చేయాలని 2013 నాటి సవరణ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేకపోతే సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. మణుగూరు డిపో చెందిన 25 ప్రభుత్వ 40 అద్దె బస్సులు నిలిచిపోయాయి. డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు సుమారు 360 మంది ఈ సమ్మెలో పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ చేయూత

**ఖమ్మం, (జనంసాక్షి) :**
జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీ గ్రామం రాంచంద్రపురంలో నివసిస్తున్న బొజ్జగాని ముత్తమ్మ గారు ఏప్రిల్ 11న మరణించారు. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కర్మకాండల నిర్వహణకు దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ముక్తి రాజులు, ముక్తి రమేష్, పూనెం సత్యవతి, ముక్తి లక్ష్మి, పూనెం నవీన్, మల్కం రాములు, ఈసం శివాజీ, తాటి రాము, నర్సింహారావు తదితరులు, అలాగే ముత్తమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన స్మశాన వాటికను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత

**మధిర, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
రాష్ట్ర మంత్రి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యుల భట్టి విక్రమార్క ఆదేశాల మేరకుస్మశాన వాటిక స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సంపత్ కుమార్ ,డెవలప్మెంట్ కమిటీ సభ్యులు,అధికారులు బుధవారం పరిశీలించారు. అక్కడ చోటుచేసుకున్న ఆక్రమణలపై వివరాలు సేకరించారు. ఈ సమస్యపై స్థానిక ప్రజలు స్మశాన వాటికను రక్షించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. దీనికి స్పందించిన చైర్మన్ సుజాత, అధికారులు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.





## 24న జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయండి : కట్టా

### రైతులు అధిక సంఖ్యలోపాల్గొనాలని పిలుపు

### వైరా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల

**వైరా జనంసాక్షి**
ఏప్రిల్ 22న వహరిస్తున్న తీరును దుయ్యబడుతూ ఈనెల 24న ఖమ్మం కలెక్టరేట్ ముందునిర్వహించబోయే రైతుల మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక ః ఖీూ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకపోవడమే కాకుండా ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతులకు ,మొక్కజొన్న 26క్వింటాలు నిబంధన ఎత్తివేసి పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలని కౌలు రైతులకు ౠఖ విధానాన్ని త్వరగా అమలు చేయాలని వైరా రిజర్వాయర్ పరిధిలో 25వేల ఎకరాలలో వరి ధాన్యం పండిందని దాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని మొక్కజొన్న రైతులకు గన్నిసంచుల సరఫరా చేయాలని ః ఖీూ పార్టీ తరఫున జరగబోయే మహాధర్నాలో వైరా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో మండల ,పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్ ,మాదినేని దుర్గాప్రసాద్ ,తిరుపతి శ్రీను, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, కామినేని శ్రీనివాసరావు మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి, ఏదునూరు శ్రీను, వజినేపల్లి చక్రవర్తి,పాసంగలపాటి శివ, సింగవరపు నరేష్ ,వేముల శివకృష్ణ ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రేగా





**మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బిఆర్ఎస్ నూతన పార్టీ కార్యాలయాన్ని మాజీ పినపాక ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రారంభించారు. బుధవారం నూతన పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ నూతన కార్యాలయం ప్రధానంగా పార్టీ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రజలకు అందుబాటులో ఉండటానికి స్థానిక ప్రజలు తమ సమస్యలను నాయకులకు విన్నవించుకోవడానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేశారని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల వ్యూహాలు నిరసన కార్యక్రమాలను ఈ కార్యాలయం నుంచే సమన్వయం చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పోషణ నరసింహారావు అడపా అప్పారావు కుర్రి నాగేశ్వరరావు ముత్యం బాబు నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి పాదరక్షలు పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి కూతురు మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,కౌన్సిలర్లు శ్రీకాంత్,శ్రీనివాస్, మాజీ



కౌన్సిలర్ నూకల సుగుణ, సత్యనారాయణ రెడ్డి,యారవ శ్రీనివాస్,నూకల కళ్యాణి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే

### గ్రామపంచాయతీ పాలకవర్గం లక్ష్యం

**వలిగొండ ,ఏప్రిల్ 22(జనంసాక్షి)**
మండలం లోదాసిరెడ్డి గూడెం గ్రామంలో బోరు రిపేరు చేయించి గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులే బోర్ మోటర్ ను ఫిట్టింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వేళలో గ్రామపంచాయతీ పాలకవర్గం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నాయి. ఏమైనా సమస్యలు ఉంటే గ్రామంలో పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు గోపి, ఉప



సర్పంచ్ రావుల ధనమ్మ పద్మారెడ్డి, వార్డ్ నెంబర్లు రాపోలు మల్లేష్, కునపూరి చిన్న శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై ఎన్డీ ఉద్యమాలు

## చెన్నంగులగడ్డలలో లెనిన్ జయంతి



**కారేపల్లి, ఏప్రీల్ 22(జనంసాక్షి) :** ప్రజా సమస్యలపై సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉద్యమాలను నిర్మించి పరిష్కారం చూపుతుందని న్యూడెమోక్రసీ కారేపల్లి, కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్యశివ అన్నారు. బుధవారం కారేపల్లి మండలం పాతచెన్నంగులగడ్డలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను భూక్య శివ ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. ప్రశ్నించే వారిపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తూ నియంతపాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దారాదత్తం చేస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత హామీలు నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. దేశంలో సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగాని ప్రజాప్రతినిధులే బాధ్యులు

**○నిబంధనలకు అనుగుణంగానే నిధులు ఖర్చు**

**○అవగాహణ సదస్సులో డీపీవో రాంబాబు**



**కారేపల్లి, ఏప్రీల్ 22(జనంసాక్షి) :** గ్రామపంచాయతీలో నిధులు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చుచేయాల్సి ఉంటుందని, నిధుల దుర్వినియోగానికి ప్రజాప్రతినిధులే బాధ్యులు అవుతారని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి టీ.రాంబాబు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన 2023-24, 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల ఎఫ్ఎఫ్సీ నిధులపై సర్పంచ్‌లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సులో డీపీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. నిధులలో టైడ్, అన్‌టైడ్ గ్రాంట్లు ఉంటాయన్నారు. టైడ్ గ్రాంట్లు 50శాతం పారిశుధ్య పనులకు, 50శాతం తాగునీటి సరఫరాకు ఖర్చుచేయాల్సి ఉంటుందన్నారు. ఆర్థిక పరమైన రికార్డులు సక్రమంగా నిర్వహించి నిధులు సక్రమంగా గడువు లోపల వినియోగించాలని సూచించారు. నియమావళి ఉల్లంఘించి నిధులు దుర్వినియోగం అయితే సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు కార్యదర్శి బాధ్యులు అగుతారన్నారు. నిధులు సక్రమంగా వినియోగించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డి.పుష్పలత, డీఈ నరసింహారావు, ఏఈ నరేందర్ రావు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్, సింగరేణి, అప్పాయిగూడెం సర్పంచ్‌లు మేదరి. వీర ప్రతాప్ ( టోనీ), దండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి**

**నూతనకల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని మాచనపల్లి గ్రామపంచాయతీ మహిళా సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజాప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పోందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్,సంఘు బంధం నిర్వహకులు కొంపెల్లి జ్యోతి, జి రవి, ఉప సర్పంచ్ బొల్క కొమరయ్య యాదవ్,వార్డు మెంబర్లు బొల్క సైదులు యాదవ్,గుగులోతు హేమ్ లాల్, సురుగు భవానీ-రమేష్ పంచాయతీ కార్యదర్శి వీరబొయిన రాజేష్ యాదవ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుగు రామచంద్రు వేల్పుల చిన అవిలయ్య, మస్కాపురం లింగయ్య, వేల్పుల పెద్ద గోల్ల లింగయ్య, బొల్క అవిలయ్య,ఉప్పుల నాగరాజు, బొర యర్రయ్య, బొల్క లింగయ్య, బొల్క సందీప్, గుగులోతు లాలు రైతులు బొర మల్లయ్య, పసునూటి ఆయేద్య, చామకూరి మల్లయ్య, నిమ్మనగోటి ముత్తయ్య, బొయిన రమేష్, బొల్క రాంమల్లు,గుగులోతు కస్నా, ముల్కలపల్లి గంగరాజు రైతులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 24 రేషన్ డీలర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## ఆర్డీఓ ఎస్ రమణ రెడ్డి



**దేవరకొండ, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** దేవరకొండ డివిజన్‌లోని 9 మండలాల్లో ఖాళీగా ఉన్న 24 రేషన్ షాప్ డీలర్ల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ ఎస్ రమణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఆయా గ్రామాల్లో స్థానికులు, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండి, 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు తమ కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ నెల 22 వ తేదీ నుండి నుండి 29 వరకు ఆర్డిఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు ఆర్డిఓ కార్యాలయం ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఎన్ పి ఆర్ డి జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**




**రామన్నపేట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఎన్ పి ఆర్ డి జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్ పిలుపునిచ్చారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24 న భువనగిరి సుందరయ్య భవనంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో వికలాంగుల పిల్లలకు ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసి ఒక టీచర్ ను నియమించి వాళ్లకు విద్యను అందించేటట్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికీ జిల్లాలో వికలాంగులకు సరైన వైద్యం అందక, ప్రైవేట్ ఆసుపత్రికి పోలేక వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి ప్రైవేటు హాస్పటల్ లో ఉచితంగా వైద్యం అందించాలని, రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వమే ఆదుకోవాలని, రాష్ట్రంలోని వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల సహాయక కార్యదర్శి పున్న శ్రీధర్ మండల నాయకులు కుందూరు వెంకటేశం, పున్న సదానందం, వంగాల నరసింహ, పగిల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి లాక్కుంటే ప్రజా ఉద్యమం తప్పదు

**సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

అడ్డగూడూర్/ఏప్రిల్ 22(జనం సాక్షి) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగుడూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అడ్డగుడూర్ తహశీల్దార్ శేషగిరిరావు కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం లో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద మధ్యతరగతి ప్రజలను ఆసరాగా తీసుకుని వందల ఎకరాల భూములను బలవంతంగా లాకోవడం అన్యాయం అని అన్నారు అడ్డగుడూర్ మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో ఉన్న 165 వ సర్వే నెంబర్ లో మొత్తం 180 ఎక్కరాలకు 50 ఎకరాలు గంగాదేవి గుడి పరిధిలో ఉన్న గుట్ట 50 ఎకరాలు అదే విధంగా నల్ల గుట్ట 50 ఎకరాలు ఉంది మిగతా 80 ఎకరాలు రైతులు ఎన్నో ఏండ్లుగా పంట పొలాన్ని చేసుకుంటూ ప్రభుత్వ పట్టతో నీళ్ల కోసం భావి తీసుకొని పంట ను పండించుకుంటున్నారు అలాంటి 80 ఎకరాలు భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్.డి. ఓ, యం ఆర్.ఓ సహకారంతో భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అని అన్నారు. రెక్కడితే కానీ డొక్కాడని కుటుంబాలు కేవలం అదే భూమిని



నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్నారు అలాంటి భూమిని అధికారులు గుంజుకోవడం సరియైన పద్ధతి కాదని అన్నారు అధికారులు పునరాలోచన చేసి రైతులు సాగుచేసుకుంటున్న సాగు భూమిని రైతులకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో కమ్యూనిస్టు పార్టీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కర్నాల యాదగిరి, మర్లేని సోమయ్య,అచ్చయ్య,సోమయ్య,నర్సింహా,లక్ష్మయ్య, మరిలేని ఆనందం,తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**చండూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

చండూరు మున్సిపల్ పరిధిలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో బుధవారం "ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరిగింది. మునుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి డిప్యూటీ రేంజ్ అధికారి మీసాల రాములు మాట్లాడుతూ.. పర్యావరణంపై ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న కాలుష్యం నుండి భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ పోలోజు నర్సింహ చారి మాట్లాడుతూ.. "విద్యార్థి దశ నుండే పర్యావరణంపై మక్కువ పెంచుకోవాలి. ప్రకృతిని ప్రేమించడం, చెట్లను సంరక్షించడం ప్రతి విద్యార్థి అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ బీట్ అధికారులు ప్రవీణ్, ఉదయ్, లావణ్య, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో మల్లికార్జున కర్గే దిష్టిబొమ్మ దగ్ధం

**వలిగొండ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీ ని ఉగ్రవాదితో పోల్చడం హేయమైన చర్యని బిజెపి మండలాధ్యక్షుడు సుదర్శన్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తరచుగా ఏమి చేయాలో తోచని స్థితిలో మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చిన విధంగా భారత ప్రధానిని పట్టుకొని ఉగ్రవాదుతో పోల్చడం దుర్మార్గమని , రాబోయే రోజుల్లో ఇలాంటి వాక్యాలు నా పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ ని ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎండగడతావని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, రాములు, తానేష, నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మచ్చగిరి, రావుల పద్మా రెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, గంగాధరీ దయాకర్, మండల నాయకులు మచ్చ గిరి, మహేష్, బుంగమట్ల మహేష్, ఆమనగంటి శివ,ఆవుల శీను, వార్డ్ మెంబర్లు చారి, ఉపేందర్, కీర్తి వెంకటేశం రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, మైసొల్ల నరసింహ, వేణు రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట(జనంసాక్షి):**

సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బాలెంలలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బీఏ(హిస్టరీ,ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీకాం(జనరల్), బీఎస్సీ( మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, డాటా సైన్స్), బీఎస్సీ(బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ), బీఎస్సీ(మైక్రో బయాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ) గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తో నేటి నుండి కళాశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అడ్మిషన్స్ కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. టీసీ, ఎస్ఎస్సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, దోస్త్ ఐడితో ఆసక్తిగల విద్యార్థినిలు కళాశాలలో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కోదాడకు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయాలి

## నిర్మాణంలో ఉన్న కోర్టు భవనానికి నిధులు మంజూరు చేయాలి



**కోదాడ,( జనంసాక్షి):**

కోదాడలో అదనపు జిల్లా న్యాయస్థానాన్ని మంజూరు చేయాలని కోరుతూ కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు కలిసి బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నేతృత్వంలో హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జి మాధవి దేవి, బిల్డింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు జడ్జిలు కార్తీక్ విజయ సేన రెడ్డి లనువారి ఛాంబర్‌లో భేటీ అయ్యారు. కోదాడలో కేసుల సంఖ్య మరియు భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని వారు వివరించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో సమయం, వ్యయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అలాగే కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ట్రెజరర్ కోడూరు వెంకటేశ్వం రావు, కల్చరల్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, నాగు బండి కృష్ణమూర్తి, అబ్దుల్ రహీం, కేఎల్ఎన్ ప్రసాద్, ఈసీ మెంబర్లు రంజాన్ పాషా, ధనలక్ష్మి, హేమలత, దుర్గ తదితరులు పాల్గొన్నారు..

# కోదాడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల బైఠాయింపు



**కోదాడ,(జనంసాక్షి):**

రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ జేఏసీ పిలుపులో భాగంగా కోదాడ డిపో ఎదుట డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం డిపో గేటు వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల పొట్ట కొట్టవద్దని డిమాండ్ చేశారు. పోలీసులు చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. డిపో ఎదుట ధర్నా చేయడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, తక్షణమే అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సిబ్బందికి స్పష్టం చేయడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. డిపో వద్ద నిరసన తెలపడానికి అనుమతి లేదని, తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు. బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు..

# సరైన పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమం

## సీడీపీఓ విజయలక్ష్మి

- ○చిరుధాన్యాలు, ఆకుకూరలు ,సీజన్ వారి పండ్లతో బాలింతలకు మెరుగైన ఆరోగ్యం
- ○మండలంలో పోషణ పక్షం కార్యక్రమం విజయవంతం



**తిరుమలగిరి (సాగర్) ఏప్రిల్ 22 ,(జనంసాక్షి):**

మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బుధవారం పోషణ పక్షం షెడ్యూల్‌లో భాగంగా పోషణ పక్షం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ, చిరుధాన్యాలు, ఆకుకూరలు, వివిధ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల పిల్లల పోషణ, ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుందని అన్నారు. ఒక్కొక్క గ్రామం, వార్డులో పోషణ లోపం లేకుండా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని, స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు, ప్రత్యేకించి చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, సీజన్‌లో వచ్చే పండ్లు రోజువారీ ఆహారంగా చేర్చుకోవాలని తల్లులు, అంగన్‌వాడీ టీచర్లను ఉద్దేశిస్తూ ఆమె సూచించారు. అలాంటి ఆహారం తీసుకుంటే ఐరన్ లోపం, రక్తహీనత వంటి సమస్యలు తగ్గి మహిళలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె వివరించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో పోషణ పక్షం నిర్వహించడం జరుగుతుందని, గర్భం ధరించిన తర్వాత నుంచి బిడ్డకు రెండేళ్ల వరకు 1000 రోజుల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, స్థానికంగా లభించే పదార్థాలు ఉపయోగించి ఇంటి వద్దే తయారు చేసుకునే ఆహారం తీసుకుంటే పౌష్టికాహార లోపం నివారణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆమె నొక్కిచెప్పారు. అనంతరం ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ సిడిపిఓ సువర్ణ , డిప్యూటీ తహసీల్దార్ నాగమణి , ఇన్చార్జి ఎండిఓ బిక్షం రాజు, ఎంఈఓ శ్రీనివాస్,సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్, ఎస్ఐ వీరశేఖర్,సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ, శృతి, ఏపిఎం, ఐసీపిఎస్ మహేష్, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

## గోడ పత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**

యాదాద్రి భువనగిరి జిల్లా దేశ్‌ముఖి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. మంగళవారం అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు కలెక్టరేట్ కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత, అధ్యాపక బృందంతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినులను ఆర్మీ అధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్న ఈ కళాశాల సేవలను ప్రశంసించారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు ఆర్మీ శిక్షణ లభించడం విద్యార్థినులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. కే. శ్రీలత మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీతో పాటు ఆర్మీ ట్రైనింగ్, యూపీఎస్సీ కోచింగ్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఉచిత భోజనం, వసతి కల్పించబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులు ఏప్రిల్ 20 నుండి 30 వరకు స్వీకరించ బడతాయని, సెలక్షన్స్ మే 1 నుండి 6 వరకు నిర్వహించబడతాయని తెలిపారు.



## ప్రభుత్వ బడుల్లోనే పిల్లల భవిష్యత్తు సురక్షితం

### సర్పంచ్ బాలరాజు

**మోటకొండూరు,ఎప్రిల్ 22(జనంసాక్షి):** మోటకొండూర్ మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో బుధవారం "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలోని వీధివీధినా ప్రదర్శన నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక అభివృద్ధిలో విద్య కీలకమని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. సర్కారు బడిలో అందే ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ మరియు మధ్యాహ్న భోజన పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కి చెంపపెట్టు

### మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి



**హుజూర్ నగర్ రూరల్, (జనంసాక్షి):** కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన పిసి ఘోస్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టువంటిదని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడెం లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల వరప్రసాధిని అయినా కాలేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తిగతంగా కెసిఆర్ ను గత కేసిఆర్ ప్రభుత్వాన్ని రాజకీయంగా బదనాం చేయాలన్న దురుద్దేశంతో సుందిళ్ల మేడిగడ్డ బ్యారేజ్ వద్ద అనుమానస్పదంగా కుంగిన పిల్లర్స్ ని రిపేర్ చేయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ పై రాజకీయ అక్కస్సుతో ఎటువంటి చట్టబద్ధతలేని పిసి గోస్ కమిషన్ ఏర్పాటుచేసి అశాస్త్రీయంగా విచారణ జరిపి ఇచ్చిన అసంపూర్ణమైన రిపోర్టును రాష్ట్ర హైకోర్టు కొట్టి వేయడంతో పాటు దాని ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పేర్కొనడంతో ప్రజలలో న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం పెరిగింద న్నారు. ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న రాజకీయ కుతంత్రాలకు గొడ్డలి పెట్టు వంటిది అని విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలేశ్వరంపై అనేక తప్పుడు ప్రచారాలు చేసిన చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని యుద్ధ ప్రాతిపదికన మేడిగడ్డ సుందిళ్ల అన్నారం. బ్యారేజీల వద్ద అనుమానస్పదంగా కృంగిన పిల్లర్స్ ను బాగుచేసి తెలంగాణ రైతన్న ల జీవనధార కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగునీరు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఇంతకాలం కాలేశ్వరం ప్రాజెక్టు పట్ల తప్పుడు ప్రచారం చేస్తూ కాలయాపన చేసినందుకు ప్రజలకు నీళ్లు అందించకుండా రైతుల పొలాలను ఎండబెట్టినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గల్లా సైదులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి ముజీబ్, సొంద్ పాషా, మైముద్దీన్, మండల యూత్ నాయకులు కడియం అశోక్, షేక్ జానీ పాషా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాల్లో జిల్లాలోనే టాప్ : మన ఊరు బడిని కాపాడుకుందాం!

### ఘనంగా మోటకొండూరు బడిబాట - పాల్గొన్న సర్పంచ్, ఎంఈఓ



**మోటకొండూరు, ఏప్రిల్ 22(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో మోటకొండూరు పాఠశాల అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు డిజిటల్ తరగతులు, సైన్స్ ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వంగాల నిఖిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు జూకంటి మధు, బుగ్గ నాగరాజు, ఆలేటి నాగరాజు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు కె. రాజగోపాల్, ఎన్. సుధారాణి, సిహెచ్. శ్రావణ్ కుమార్, ఎన్. మల్లేశం, కె. రమేష్, బి. శ్రీలత, రమాదేవి, గిరిజ తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి విద్యా అవగాహన కల్పించారు






## ఈ - కేవైసీని ఎత్తివేయాలి

**ఉపాధి హామీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**



**మోటకొండూర్, ఎప్రిల్ 22(జనంసాక్షి):** ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు. బుధవారం మోటకొండూర్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ - కేవైసీ వల్ల చాలామంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారనీ వెంటనే ఉపాధి హామీ ఈ- కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా కూలీలకు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కల్లుగీత కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ మోటకొండూరు మండలం సాగునీరు వసతి లేక వ్యవసాయం లేక చాలామంది వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం లేదని ప్రభుత్వము కనీసం ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొల్లూరు ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్ ఏ. మంగ , మేటు హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరి శ్రీహరి, సుధాకర్, రమేష్, నాగరాజ్, గాదుల శ్రీను, సత్యలక్ష్మి, జ్యోతి, అశ్విని, గణేష్ పద్మ, రజిని, సరిత, దివ్య, మల్లేష్ జహంగీర్, మల్లయ్య, నరసింహులు, బాల నరసింహ, మానస, లక్ష్మి, అఖిల, భాగ్యలక్ష్మి బాలమణి, లింగమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మన పాఠశాల మనందరి బాధ్యత

### సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్

**నూతనకల్ ఏప్రిల్ 22(జనంసాక్షి)** మండల పరిధిలోని మాచినపల్లి యుపిఎస్ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో సర్పంచి గుగులోతు కోటేష్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ యూత్ సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ కోటేష్ నాయక్ మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న మనబడి ని మనం కాపాడుకోవాలని ప్రతి తల్లిదండ్రులు పిల్లలను మన పాఠశాలకు పంపించాలని మెరుగైన విద్యను అందించడానికి ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించే విధంగా సర్పంచిగా నేను కృషి చేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.బాలస్వామి, ఉపాధ్యాయులు సంతోష్, విభవ ఉప సర్పంచ్ బోల్క కొమరయ్య యాదవ్, వార్డు మెంబర్లు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల, పిల్లల పట్ల వేదింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

- రోడ్లపై వాహనాలు నిదానంగా, జాగ్రత్తగా నడపాలి
- కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**మునగాల, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి బుధవారం హాజరై చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు అందరు కలిసిమెలిసి ఉండాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుందని, చదువు విలువను గుర్తించాలని, యువత, విద్యార్థులు ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయో ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షణిక అందంకోసం తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు.

తగాదాలు, గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారని, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది కాబట్టి ప్రాసేసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దని, మీరు డ్రగ్స్ కేసులో, ఇతర డిజిటల్ కేసులో చిక్కుకున్నారని, మిమ్ములను అరెస్టు చేస్తామని బయపెడతారని, కేసు నుండి తప్పిస్తాము.. డబ్బులు కట్టాలి అంటారు. భయపడి డబ్బులు కట్టవద్దు... డిజిటల్ అరెస్టు అనేది అబద్ధం అన్నారు. నేరాల్లో చిక్కుకోవడం వల్ల యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో విదేశాలకు వెళ్లే విషయంలో పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.

అజాగ్రత్తగా మద్యం మత్తులో అధిక వేగంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు పోగొట్టుకుంటున్నారని, మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది అన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, బైండోవర్ చేసి, రౌడీ షీట్ నమోదు చేస్తామన్నారు. అనంతరం సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారు సామాజిక అంశాల పట్ల ఆట పాటలతో అవగాహన కల్పించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కు సన్మానం

**మోటకొండూరు, ఎప్రిల్ 22(జనంసాక్షి):**
మోటకొండూరు మండలంలోని మాటూరుఫీల్డ్ అసిస్టెంట్ సాపిడి రవీందర్ మండలంలో ఈ వారంలో 100 కు పైబడి కూలీలకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించినందుకు మోటకొండూర్ ఎంపీడీవో ఇందిర శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ యశోద, ఈఓపిఆర్డి చంద్రశేఖర్, ఈసీ గోవర్ధన్, టిఏలు స్వామి,మంగ, ఫీల్డ్ అసిస్టెంట్లు యాకూబ్, రమేష్,సిద్దిరాజు,పద్మ ఉపేంద్ర,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ :**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండడం కోసం ప్రభుత్వం అందించిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపీడీవో ఇందిర ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేశారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉపసర్పంచ్



**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండలం,వజినేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి సుందర్ రావు,ఉపసర్పంచ్ రామిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ వజినేపల్లి పాఠశాల ఉపాధ్యా య బృందం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వజినేపల్లి గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడం జరిగినది.



# ఉదయ్ కిరణ్ ను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

**మోటకొండూరు, ఎప్రిల్ 22(జనంసాక్షి):**
మండల కేంద్రంలో పంతంగి ఉదయ్ కిరణ్ గౌడ్, బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్ గౌడ్ తాత పంతంగి మస్తాన్ గౌడ్ ఇటీవల మృతి చెందగా మస్తాన్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్. అనంతరం ఉదయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు వంగాల మహేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, సీసా రాములు గౌడ్, మల్లేష్ గౌడ్, సుదగాని సిద్ధులు గౌడ్, రమేష్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థునుల ఉన్నత విద్యకు సోషల్ వెల్ఫేర్ కాలేజీలే బలమైన వేదిక

## కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 22,జనం సాక్షి:**
గ్రామీణ పేద విద్యార్థినులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (మహిళలు), చర్లపల్లి, 2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కాలేజీలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు.కాలేజీలో అందుబాటులో ఉన్న కోర్సులు బి.ఏ (ఊఇఖ), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీకాం (బిజినెస్), బీఎస్సీ (ఓఖఅ), బీఎస్సీ (ఓఖఊ), బీఎస్సీ (ఓూఊ), బీఎస్సీ (ఃజిఅ), బీఎస్సీ (ఓజిఅ)గా ఉన్నాయి. ఈ కోర్సులు అన్నీ చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (అఃఊ) విధానంలో నిర్వహించబడుతున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం విద్యార్థినులు సంబంధిత కాలేజీని సంప్రదించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్రవాణి కర్ష, వైస్ ప్రిన్సిపాల్ నీలిమా రెడ్డి, అడ్మిషన్ కమిటీ సభ్యులు అపర్ణ, డాక్టర్ ఏ. అన్నపూర్ణ, కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.



# మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి




**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మట్టపల్లి శ్రీ స్వామివారి తిరు కల్యాణ మహోత్సవములు, ది.29.04.2026 నుండి 04.05.2026 వరకు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జూన్ మీటింగ్ ద్వారా రాజస్వ మండలాధికారి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవమునకు వేలాది మంది భక్తులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా మిషన్ భగీరథ శాఖ వారిని కళ్యాణ మహోత్సవములకు నిరంతరం నీటి సరఫరా చేయుటకు, పోలీస్ శాఖ వారిని పటిష్ట భద్రత ఏర్పాటు చేయుటకు, ఆరోగ్య భద్రత శాఖ వారిని దేవస్థానం నందు ఒక మెడికల్ క్యాంపు, ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయుటకు, రవాణా శాఖ వారిని కళ్యాణ మహోత్సవములకు అదనపు బస్సులు ఏర్పాటు చేయుటకు, విద్యుత్ శాఖ వారిని కల్యాణోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండుటకు, మట్టపల్లి గ్రామపంచాయతీ వారిని దేవాలయ పరిసర ప్రాంతాలు పారిశుధ్యం చేయుటకు, ఫైర్ సర్వీస్ వారిని ఫైర్ ఇంజన్ స్టాండ్ వై చేయుటకు, సాగర్ సిమెంట్, నాగార్జున సిమెంట్ వారి సహకారంతో భక్తులకు పెరుగన్నం మజ్జిగ అందించుట, దేవస్థానం వారు క్యూలైన్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలంలో సీసీ కెమెరా ఏర్పాటు, షవర్సు స్త్రీలు దుస్తులు మార్చుకొను గదులు, వృద్ధులకి, దివ్యాంగులకు ఉచిత ఆటో ఏర్పాట్లు చెయ్యాలని సూచనలు చేశారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి సహాయ సహకారాలు సేవా దృకృథంలో అందించి శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవములు విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాస్ , ఆర్డీవో, కె భాస్కర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్గొండ, దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, సీఐ చరమంద రాజు, హుజూర్ నగర్ తహసీల్దార్ మఠంపల్లి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.